# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 18-01-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

**1. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి కె పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.**

**2. స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు పలు జిల్లాల్లో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించారు.**

**3. తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ ను పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ రోజు ప్రారంభించారు.**

**4. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈ రోజు నుంచి రాష్ట్రంలో పర్యటిస్తారు.**

**5. సంక్రాంతి పండుగ తిరుగు ప్రయాణాల కోసం ఎనిమిది ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.**

============================

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి కె పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా నంబూరులో జరిగిన కార్యక్రమంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి కె పవన్ కల్యాణ్ మొక్కలు నాటారు. పారిశుద్ధ్య తరలింపు వాహనాలనుఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ (30 సెకన్లు)

మరోవైపు 'స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో భాగంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాలలో అవగాహన ర్యాలీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు శాసనసభ్యులు, కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా తూర్పు నాయుడు పాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ (31 సెకన్లు)

కాగా వైయస్సార్ జిల్లా మైదుకూరులో జరిగే, కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

పాల్గొంటారు.

ప్రతి ఒక్కరు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అనంతపురం శాసనసభ్యులు డి.వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. అనంతపురంలో ఈ రోజు నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ

వాయిస్ (33 సెకన్లు)

---------------------------

విశాఖపట్నంలో ఆర్కే బీచ్ రోడ్‌లో త్రివిధ దళాల విశ్రాంత ఉద్యోగుల 9 వ పరేడ్ ను ఈ రోజు ఉదయం నిర్వహించారు. ఈ కవాతును తూర్పు నావికాదళ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధాల్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాయుధ దళాలలో పనిచేసిన వారికి సేవలకు గౌరవ సూచకంగా, ధన్యవాదాలు తెలిపేందుకు ఈ కవాతును నిర్వహించమని తెలిపారు. ఈ కార్యకమంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు

---------------------------

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈ రోజు నుంచి రాష్ట్రంలో పర్యటిస్తారు. ఈ రోజు రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకు0టారు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశమై పలు అంశాలపై చర్చిస్తారు. రేపు ఉదయం కృష్ణా జిల్లా, గన్నవరం సమీపంలో నిర్మించిన జాతీయ విపత్తు స్పందన దళం ఎన్డీఆర్ఎఫ్ పదవ బెటాలియన్ ను, అలాగే జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ –ఎన్ఐడీఎం కేంద్రాన్ని అమిత్ షా ప్రారంభించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్ వివియన్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ,

వాయిస్ (34 సెకన్లు)

---------------------------

రాష్ట్రంలో పర్యాటకరంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 పక్షుల పండుగ కార్యక్రమాన్ని మంత్రి ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు రోజుల ఫ్లెమింగో ఫెస్టివల్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు సూళ్లూరుపేటలోని హోలీ క్రాస్ సర్కిల్ నుండి ఫ్లెమింగో ఫెస్టివల్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు ఎన్ విజయశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ లు పాల్గొన్నారు. అనంతరం విజయశ్రీ పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ ( 33 సెకన్లు)

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 118వ సంచిక రేపు ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది. మన్ కీ బాత్ తెలుగు అనువాదం ప్రధాని ప్రసంగం అయిన వెంటనే ఒకసారి, రాత్రి 8 గంటలకు మరోసారి ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆకాశవాణి కేంద్రాల ద్వారా ప్రసారమౌతుంది.

--------------------------

సంక్రాంతి పండుగ తిరుగు ప్రయాణాల కోసం ఎనిమిది ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ రోజు నుండి 3 రోజుల పాటు ఈ రైళ్లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ రోజు కాకినాడ నుంచి ఒకటి, విశాఖపట్నం నుంచి రెండు రైళ్లు చర్లపల్లికి బయల్దేరుతాయని, రేపు నరసాపురం, విశాఖపట్నం నుంచి రెండు రైళ్లు చర్లపల్లికి రానున్నాయని పేర్కొంది. 20 వ తేదీన చర్లపల్లి నుంచి విశాఖపట్నానికి మరో ప్రత్యేక రైలు రానుందని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సీహెచ్ శ్రీధర్ ఒక ప్రకటన విడుదల చేశారు.

--------------------------

రాష్ట్రం నుంచి పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పాల్గొనేందుకు 21.లక్షల 07 వేల మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పేర్లను నమోదు చేసుకున్నారని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి సంచాలకులు కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నారని,పేర్కొన్నారు. ఇలావుండగా ప్రతి జిల్లా నుంచి ఒక విద్యార్థి నిమిషం నిడివి గల వీడియో పంపితే కేంద్ర విద్యాశాఖకు పంపుతామని వెల్లడించారు. వీడియోల ద్వారా ఎంపికైన విద్యార్థులు సైతం ప్రధానమంత్రి ప్రత్యక్ష కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు.

--------------------------

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్.టి. రామారావు వర్ధంతి ఈరోజు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా నిమ్మకూరు గ్రామంలో 1923వ సంవత్సరం మే 28వ తేదీన జన్మించిన ఆయన 1949లో చలనచిత్ర రంగంలో ప్రవేశించి, పలు సాంఘిక, జానపద, పౌరాణిక చిత్రాల్లో నటించారు. 1983 నుండి 1995 మధ్యకాలంలో మూడు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. తెలుగు భాషా వినియోగానికి కృషి చేసిన ఎన్.టి.ఆర్.. 1996 జనవరి 18వ తేదీన తుదిశ్వాస విడిచారు.

=====================